## తిరుపతిలో తప్పు జరిగింది...

# క్షమించండి...

**టీటీడీ ఈ.వో. శ్రీ శ్యామలరావు, అడిషినల్ ఈవో శ్రీ వెంకయ్య చౌదరి బాధ్యతల నిర్వహణలో విఫలం**

**అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోంది**

**మృతుల ఇళ్లకు టీటీడీ సభ్యులు వెళ్ళి క్షమాపణలు కోరాలి**

**టీటీడీ వ్యవహారాల్లో ప్రక్షాళన మొదలవ్వాలి... వి.ఐ.పి.లపై కాదు సామాన్యుల దర్శనాలపై దృష్టిపెట్టాలి**





**తిరుపతి, పెన్ పవర్, జనవరి 09**

తిరుపతి తొక్కిసలాట ఘటన ప్రదేశం పరిశీలన... క్షతగాత్రులకు పరామర్శ అనంతరం మీడియాతో మాట్లాడినా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనకు ప్రభుత్వం తరపున క్షమాపణలు చెబుతున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారు తెలిపారు. తప్పు జరిగింది.. బాధ్యత తీసుకుంటాము అన్నారు. మృతుల కుటుంబీకులు, క్షతగాత్రులు, రాష్ట్ర ప్రజలు, వేంకటేశ్వర స్వామి భక్తులు, హైందవ ధర్మాన్ని ప్రతి ఒక్కరినీ క్షమించమని ప్రభుత్వం కోరుతోంది అన్నారు. గురువారం సాయంత్రం పవన్ కల్యాణ్ తిరుపతి చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా తొక్కిసలాట చోటు చేసుకున్న బైరాగిపట్టెడ ప్రాంతంలోని పద్మావతి పార్క్, రామానాయుడు పబ్లిక్ స్కూల్ పరిసరాలను పరిశీలించారు. అక్కడ తిరుపతి ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ ఆనంద సాయి, జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు ఎస్పీ, డిఎస్పీలతో చర్చించారు. ప్రమాదానికిగల కారణాల గురించి ప్రశ్నించారు. అక్కడి నుంచి స్విమ్స్ కు చేరుకొని చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్నవారినీ, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ "తొక్కిసలాట ఘటనకు టీటీడీ ఈవో శ్రీ శ్యామలరావు, అడిషినల్ ఈవో శ్రీ వెంకయ్య చౌదరి బాధ్యత తీసుకోవాలి. వారు తమ బాధ్యతల నిర్వహణలో విఫలం అయ్యారు. వారి మధ్య, పాలక మండలి మధ్య గ్యాప్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఘటన చోటు చేసుకున్న ప్రాంతంలో పోలీసులు బాధ్యత తీసుకోవాలి. క్రౌడ్ మేనేజ్మెంట్ సరిగా జరగలేదని భక్తులు చెబుతున్నారు. టీటీడీ సిబ్బంది, పోలీసులు ఉండి కూడా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఇంతమంది పోలీసు అధికారులున్నా తప్పు ఎందుకు జగిరింది? పోలీసు శాఖ నిర్లక్ష్యంపై సి.ఎం. గారి దృష్టికీ, డీజీపీ గారి దృష్టికీ తీసుకువెళ్తాను.

**ప్రక్షాళన మొదలు కావాలి...:** తొక్కిసలాట జరిగితే సహాయక చర్యలు ఎలా ఉండాలనే ప్రణాళిక కూడా లేదు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అధికారులు చేసిన తప్పులకు మేము తిట్లు తింటున్నాము. వ్యక్తులు చేసిన తప్పులు రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్నాయి. ప్రక్షాళన మొదలు కావాల్సిన అవసరం ఉంది. ఈవో శ్రీ శ్యామల రావు, ఏఈవో శ్రీ వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు ఛైర్మన్ మేల్కొవాలి. వి.ఐ.పి.లపై కాదు సామాన్యులకు దర్శనాలపై దృష్టిపెట్టాలి. మృతుల కుటుంబాల దగ్గరకు టీటీడీ సభ్యులు, అధికారులు వెళ్ళి క్షమాపణలు చెప్పాలి" అన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## సంక్రాంతి సెలవల్లో స్కూల్స్ నడిపితే చర్యలు తప్పవు

### ఎంఈఓ బండి గోవిందయ్య



**కావలి పెన్ పవర్ జనవరి 9**

సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 10వ తేదీ నుండి 19వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా స్కూల్స్ కు సంక్రాంతి సెలవులు ప్రకటించడం జరిగిందని కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్ర విద్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10వ తేదీ నుండి 19వ తేదీ వరకు అన్ని ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలలకు సంక్రాంతి పండుగ సందర్భంగా సెలవులు ప్రకటించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా ముఖ్యంగా కావలి పట్టణంలో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం తప్పనిసరిగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాల కు సెలవులు ప్రకటించాలని సంక్రాంతి సెలవు రోజుల్లో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం తరగతులు నిర్వహించిన స్కూల్స్ రన్ చేసిన వారి విద్య సమస్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇళ్ల వద్దనే చదువుకునే విధంగా ఆయా స్కూల్స్ హెచ్ఎంలు మరియు సబ్జెక్ట్ టీచర్లు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో టచ్ లో ఉండి మానిటరింగ్ చేయాలని తెలిపారు 100 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రకారం టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులు పిల్లవద్దని చదువుకునే విధంగా ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని తెలిపారు.

## మెరుగైన వైద్యసేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలి



**కావలి పెన్ పవర్ జనవరి 9**

అతి తక్కువ ఫీజుతో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్నలను పొందాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన కావలి పట్టణం ముసునూరు ఆటో నగర్ లో నూతనంగా ప్రారంభించిన మనీషా డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించారు. అన్ని వసతులు కల్పించి, అదునాతన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు..

# భూసేకరణలో రూ.100కోట్ల కుంభకోణం

### సీఎం చంద్రబాబు దృష్టికి ఈ స్కామ్

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి







**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జనవరి 09**



జగనన్న కాలనీ భూసేకరణ పేరుతో రూ.100 కుంభకోణం జరిగింది. ఇది ఒక్క ఊరందూరు జగనన్న కాలనీలో మాత్రమే. కాలనీలో అభివృద్ధి పేరుతో మరో రూ.10 కోట్ల స్కామ్ చేశారు. ఇళ్ల నిర్మాణాల పేరుతో ఇసుకను డంప్ చేసి ఆక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయలను దోపిడీ చేశారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అవినీతి, అక్రమాలు ఒక్కోక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ అవినీతి కుంభకోణాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళుతున్నాం. ఈ స్కామ్ లో సూత్ర, పాత్రదారులెవరినీ వదిలే ప్రసక్తే లేదని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామ సమీపంలోని జగనన్న కాలనీలో గురువారం జరిగిన విచారణ సదస్సులో ఈ వివరాలను ఎమ్మెల్యే వెల్లడించారు. పేదలకు ఒక సెంటు వంతున పంపిణీ చేసిన జగనన్న లేఔట్ ఏర్పాటుకు భూసేకరణ చేశారని తెలిపారు. అందుకు గాను రైతుల నుంచి సేకరించిన భూమికి సుమారు రూ.250 కోట్లు చెల్లించగా ఇందులో 40 శాతం ఎమ్మెల్యే తన వాటాగా తీసుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన పరిహారంలో ఆ శాతం ఆ రోజే ఒక బ్యాంకు నుంచి మరో బ్యాంకునకు బదిలీ కాగా అక్కడ నగదును తీసుకున్నాని తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని అధారాలు సేకరించామని చెప్పారు. ఇలా ఒక్క ఊరందూరు లేఔట్ భూసేకరణలోనే రూ.100 కోట్ల కుంభకోణం చేశారని వివరించారు. అలాగే ఈ కాలనీలో అభివృద్ధి పనుల్లో భాగంగా విద్యుత్, రోడ్లు, మంచి నీటి సౌకర్యం పేరుతో కూడా స్కామ్ జరిగిందన్నారు. విద్యుత్ సౌకర్యం కోసం రూ.5కోట్లు మంజూరు కాగా ఖర్చు మాత్రం రూ.60 నుంచి రూ.70 వరకు చేశారని చెబుతున్నారని తెలిపారు. మిగిలిన నగదు ఎక్కడా అంటే సమాధానం దొరకడం లేదన్నారు. అలాగే మంచినీటి వసతి కోసం రూ.20లక్షలు మంజూరు కాగా ఆరు బోర్లు వేసి నాలుగు మోటార్లు బిగిస్తే ఇప్పుడు రెండు మాత్రమే పనిచేస్తున్నాయని చెప్పారు. ఇందులోనూ భారీగా అవినీతి జరిగిందన్నారు. ఎన్ఆర్ఐజీఎస్ కింద ఒక్కో ఇంటికి రూ.18వేలు లెక్కన మంజూరు కాగా ఇందులో కూడా భారీ అవినీతి చోటుచేసుకుందని తెలిపారు. ఇక గృహ నిర్మాణాల కోసం కమ్మి, సిమెంటులోనూ అవినీతి, అక్రమాలు జరిగాయని వివరించారు. పరిశ్రమల నుంచి ఈ కాలనీలో స్టీల్ ను తీసుకొచ్చి డంప్ చేసి ఫోటోలు తీసుకుని తిరిగి మళ్లీ అదే పరిశ్రమకు దానికి తరలించి బిల్లుల రూపంలో వారి నుంచి నగదు తీసుకున్నారని ఆరోపించారు. సిమెంటు విషయంలోనూ లెక్కలు తారు మారు చేసి దోచేశారని ఆరోపించారు. వర్షం వల్ల సిమెంటు తడిసిపోయి గడ్డకట్టేసినట్లుగా పాత ఫోటోలు చూపి మసిపూడి మారేడుకాయ ఇందులోనూ అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. ఈ కాలనీలో ఇళ్ల నిర్మాణాల పేరుతో ఇసుకను డంప్ చేసి తమిళనాడు, కర్నాటకకు ఆక్రమంగా రవాణా చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారన్నారు. వీటన్నింటిపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అవినీతి, అక్రమాలను ఒక్కోక్కటిగా బహిర్గతం చేస్తామన్నారు. ఈ అవినీతి కుంభకోణాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. ఇందులో సూత్ర, పాత్రదారులెవరినీ కూడా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ అవినీతి, అక్రమాలకు సంబంధించి సమగ్ర విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు. నివేదిక రూపకల్పన తర్వాత మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డితోపాటు తప్పులు చేసిన అధికారులు జైలుకు పోవడం తప్పదన్నారు. అధికారులకు ఒక అవకాశం ఇస్తున్నానని వారు చేసిన తప్పులను స్వయంగా అంగీకరించి వివరాలను అందించాలని సూచించారు. రాజీవ్ నగర్, వికృతమాల, చిందేపల్లిలోని జగనన్న లేఔట్ లకు సంబంధించిన వివరాలను సేకరించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి మండల తెదేపా అధ్యక్షులు కామేష్ యాదవ్,రంగినేని చెంచయ్య నాయుడు, రావిళ్ల మునిరాజా నాయుడు, పొన్నరావు మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

